
MSME No. UAN-KR03E0018597

# జనం పవర్ జర్నలిస్ట్

నిజం వైపు, జనం కోసం

సంపుటి: 01 | సంచిక : 02 | సీఈవో: తుడుం పద్మావతి | ఎడిటర్ : తుడుం జితేందర్ | పేజీలు : 04 | ఆదివారం | 16-08-2026 | వెల :4/-






## ఆయన చెప్పింది నిజమే..

మిగతా 2 లో

**రాజగోపాల్ రెడ్డికి కేటీఆర్ మద్దతు!**

- అవినీతిపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర ఆరోపణలు
- 5 లక్షల ఇంటికి 500 నిబంధనలంటూ మండిపాటు
- భారీ దోపిడీ జరుగుతోందని ఆరోపణ
- రాజగోపాల్ మాటలతో ఏకీభవిస్తున్నానన్న కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

ఫామ్‌హౌస్‌లో కాదు..

## అసెంబ్లీలోకి రా..

**కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్**

- కేసీఆర్‌కు రేవంత్ అసెంబ్లీ సవాల్
- రైతుల అంశంపై చర్చకు పిలుపు
- ఫామ్‌హౌస్‌లో ఉండి విమర్శలు వద్దన్న సీఎం
- బీఆర్ఎస్, బీజేపీపై విమర్శలు
- సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల ప్రారంభం

మిగతా 2 లో



# విధ్వంసం నుండి వికాసం వైపు

**సీఎం రేవంత్**

- తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం: సీఎం రేవంత్
- గోల్కొండలో జాతీయ జెండాను ఎగురవేసిన సీఎం రేవంత్ రెడ్డి
- ఆయుధం లేకుండా అహింసతో స్వాతంత్ర్యం సాధించామని వ్యాఖ్య
- దెబ్బతిన్న వ్యవస్థలను32 నెలల్లో గాడిలో పెట్టామని ప్రకటన
- తెలంగాణ తలసరి ఆదాయం దేశం కంటే 91 శాతం అధికమని వెల్లడి
- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని సీఎం వ్యాఖ్య
- బలమైన ప్రజాస్వామిక భారత్ నిర్మాణానికి పిలుపు

మిగతా 2 లో

**జనం పవర్,హైదరాబాద్**

దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని సీఎం రేవంత్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం జీవనానికి ఆధారమని, దానికి వెల కట్టలేమని గాంధీజీ చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం ద్వారా దేశంలోని వివిధ

గోల్కొండ కోటలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే ఆయుధం లేని యుద్ధం భారత స్వాతంత్ర్య పోరాటమని అన్నారు. అహింసతోనూ విజయాన్ని సాధించవచ్చని మహాత్మాగాంధీ నిరూపించారని చెప్పారు.



మిగతా 2 లో

నేటి తరానికి తెలియాల్సిన

## అవసరం ఉంది

- బ్రిటీష్ కాలం నాటి కుట్రలు నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉంది: కవిత
- చరిత్రను అర్థం చేసుకున్నవారే దేశ భవిష్యత్తును అద్భుతంగా నిర్మించగలరన్న కవిత
- బ్రిటీష్ వారి విధానాల వల్లే దేశంలో కుల వ్యవస్థ మరింత తీవ్రమైందని వ్యాఖ్య
- ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారని మండిపాటు

## అర్హులందరికీ రేషన్ కార్డులు..

**నిరంతర ప్రక్రియ: మంత్రి ఉత్తమ్**

అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటన

ఇప్పటికే 16 లక్షల కొత్త కార్డులు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ

స్మార్ట్ రేషన్ కార్డు కుటుంబానికి గౌరవం, భరోసా అని వ్యాఖ్యలు

మిగతా 2 లో

**జనం పవర్,హైదరాబాద్**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని

# నల్గొండ నా ఊపిరి.. అభివృద్ధే నా ధ్యేయం

**కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**



మిగతా 2 లో

- నల్గొండలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కోమటిరెడ్డి
- తన శ్వాస ఉన్నంత వరకు జిల్లా ప్రజల కోసమే పనిచేస్తానన్న మంత్రి
- జిల్లాలో నీటి కష్టాలు తీర్చే బాధ్యతను తాను తీసుకుంటానని వ్యాఖ్య

**జనం పవర్,నల్గొండ**

నల్గొండ జిల్లాను అభివృద్ధి పథంలో పయనింపజేసి, తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు బలగాల నుంచి గౌరవ



మిగతా 2 లో

'ఇప్పటికైనా సరిదిద్దండి. లేదంటే

## ఉద్యమాలు తప్పవు'

ప్రభుత్వానికి బాబా రాందేవ్ హెచ్చరిక

- విద్యా వ్యవస్థలో లోపాలపై రాందేవ్ ఆందోళన
- ప్రభుత్వ నియామకాలపై తీవ్ర ఆరోపణలు
- ఇంటర్వ్యూల్లో 90 శాతం అవినీతి జరుగుతోందన్న రాందేవ్
- కులం, వర్గం ఆధారంగా ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపణ
- వ్యవస్థను వెంటనే సరిదిద్దాలని సూచన

# వికాసం నుంచి వైభవం వైపు ఏపీ



మిగతా 2 లో

**జనం పవర్,అమరావతి**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు మువ్వన్నెల జెండాను ఎగురవేసి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ఆయన స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. రాష్ట్రాన్ని వికాసం నుంచి వైభవం వైపు, సుస్థిరత నుంచి

**సీఎం చంద్రబాబు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం**

- 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమరావతిలో సీఎం చంద్రబాబు ప్రసంగం
- 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన కోసం ఐక్యంగా పనిచేద్దామని పిలుపు
- గత పాలనలోని విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామన్న సీఎం
- రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు, వచ్చే ఏడాది పోలవరం పూర్తిపై హామీ

# ఎర్రకోటపై తొలిసారి 'వందేమాతరం' ఆలాపన

*150 ఏళ్ల 'వందేమాతరం' వారసత్వానికి గుర్తుగా ప్రత్యేక కార్యక్రమం*

*ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన జాతీయ జెండాకు ఇరువైపులా హిందీలో 'వందేమాతరం' అని రాసిన అలంకరణ*



మిగతా 2 లో

**జనం పవర్,డెస్క్**

దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల చరిత్రలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ఆగస్టు 15న ఎర్రకోట ప్రాంగణంలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తొలిసారిగా 'వందేమాతరం' గేయం ఆలపించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. 'వందేమాతరం' గేయానికి 150 ఏళ్ల సుదీర్ఘ వారసత్వాన్ని పురస్కరించుకుని ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎర్రకోట గోడలను పూలతో అందంగా అలంకరించగా

# 22ఏ పేరుతో భారీ దోపిడీ జరుగుతోంది

- నిషేధిత భూముల ముసుగులో భారీ దోపిడీ జరుగుతోందన్న బండి సంజయ్
- ఏకంగా 95 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారని ప్రశ్న
- ప్రభుత్వం వేలం వేసిన భూములను కూడా ఈ జాబితాలో చేరుస్తున్నారని విమర్శ



మిగతా 2 లో

## 'ఇప్పటికైనా సరిదిద్దండి. లేదంటే ఉద్యమాలు తప్పవు'

మొదటి పేజీరువాయి

దేశంలో విద్య, ప్రభుత్వ ఉద్యోగాల నియామక వ్యవస్థపై యోగా గురు బాబా రాందేవ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల నిరసనలు పెరుగుతుండటం వ్యవస్థలోని లోపాలకు సంకేతమని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పతంజలి యోగాపీఠ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్‌లో మరిన్ని ఉద్యమాలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు.ఝార్ఖండ్‌లో విద్యార్థుల ఆందోళనలపై రాందేవ్ స్పందించారు. పలు పాఠశాలలు, కళాశాలల్లో కనీస సౌకర్యాలు కూడా లేవని అన్నారు. ఉపాధ్యాయులు, పుస్తకాలు, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్ల కొరత ఉందని చెప్పారు. పరీక్షల్లో అక్రమాలు, ప్రశ్నపత్రాల లీకేజీలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియపైనా రాందేవ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇంటర్వ్యూల సమయంలోనే 90 శాతం అవినీతి జరుగుతోందని ఆరోపించారు. కులం, సామాజిక వర్గం, సమాజం, భావజాలం ఆధారంగా కొందరికి ప్రాధాన్యం లభిస్తోందని అన్నారు. అర్హత ఉన్న అభ్యర్థులు మాత్రం వెనుకబడుతున్నారని పేర్కొన్నారు.వ్యవస్థను ఇప్పటికైనా సరిదిద్దాలని రాందేవ్ సూచించారు. ప్రజల్లో ఆగ్రహం పెరిగేలోపే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. లేదంటే దేశంలో మరిన్ని ఉద్యమాలు రావచ్చని హెచ్చరించారు. అయితే ఆందోళనల పేరుతో హింస, అరాచకాన్ని తాను సమర్థించనని స్పష్టం చేశారు.రాజకీయ విభేదాలపైనా రాందేవ్ స్పందించారు. అధికార పార్టీ, ప్రతిపక్షాలు ఒకరినొకరు శత్రువులుగా చూడకూడదని సూచించారు. ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య పరస్పర గౌరవం ఉండాలని అన్నారు. కులాలు, వర్గాల మధ్య కూడా సామరస్యం పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు

## ఆజీూ చ్ఛప్పింది నిజ్జు..

మొదటి పేజీరువాయి

కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన తీవ్ర ఆరోపణలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. అభివృద్ధి పేరుతో కొందరు అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.లక్షల కోట్లు దోచుకుంటున్నారని రాజగోపాల్ చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ అన్నారు. పేదలకు ఇల్లు కట్టుకోవడానికి రూ.5-6 లక్షలు ఇవ్వాలంటే ప్రభుత్వం 500 నిబంధనలు పెడుతోందని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. అదే సమయంలో పెద్ద మొత్తంలో దోపిడీ జరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు.రాజగోపాల్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వంపై నేరుగా విమర్శలు చేశారు. అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్న వారిపై పోరాడతానని హెచ్చరించారు. తన సహనాన్ని చేతకానితనంగా భావించవద్దని అన్నారు. పేదల ఇళ్ల విషయంలో నిబంధనలు కఠినంగా పెడుతున్న ప్రభుత్వం భారీ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారన్న రాజగోపాల్ రెడ్డి మాటలు నిజమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలను సొంత పార్టీ ఎమ్మెల్యేలే చేస్తున్నారని చెప్పారు. తెలంగాణను రాహుల్ గాంధీ, ఏఐసీసీకి ఏటీఎంగా మార్చుకున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.తెలంగాణకు వచ్చిన ప్రతిసారీ ప్రధాని మోదీ రాష్ట్రం ఏఐసీసీకి ఏటీఎంగా మారిందని చెబుతున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. మరి అలాంటి ఆరోపణలు వస్తున్నప్పుడు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ దాడులు జరిగినా ఆ తర్వాత ఎలాంటి చర్యలు కనిపించలేదన్నారు.

## నల్గొండ నా ఊపిరి.. అభివృద్ధే నా ధ్యేయం

మొదటి పేజీరువాయి

వందనం స్వీకరించి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.తెలంగాణ
సాయుధ పోరాటంలో నల్గొండ నేల చూపిన త్యాగం, ఆత్మగౌరవం స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీకలని అభివర్ణించారు. తన శ్వాస ఉన్నంత వరకు జిల్లా ప్రజల ఆశలు, ఆకాంక్షల కోసమే పనిచేస్తానని చెప్పారు. జిల్లాలో సాగు, తాగునీటి కష్టాలను శాశ్వతంగా తీర్చే బాధ్యత తాను తీసుకుంటానని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమానికి పెద్దపీట వేస్తూ 5.35 లక్షల మంది రైతులకు రూ. 715 కోట్ల రైతు భరోసా, 1.99 లక్షల మంది పింఛనుదారులకు రూ. 51.28 కోట్లు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే 17,873 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి 4,360 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, 2.56 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు.నల్గొండ పట్టణంలో 24 గంటల మంచినీటి సరఫరా లక్ష్యంతో రూ. 83 కోట్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడమే కాకుండా, పట్టణాభివృద్ధి కోసం మరో రూ. 300 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు రూ. 20 కోట్లతో ఎన్‌పీసీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, అమరవీరుల త్యాగాల సాక్షిగా నల్గొండ జిల్లాను అన్ని రంగాల్లోనూ ప్రథమ స్థానంలో నిలబెడతానని హామీ ఇచ్చారు.

## నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉంది

మొదటి పేజీరువాయి

ఆంగ్లేయుల పాలనలో జరిగిన దారుణాలు, సమాజాన్ని ముక్కలు చేయడానికి వారు అవలంబించిన 'విభజించి పాలించే' కుట్రల గురించి నేటి తరానికి పూర్తి స్థాయిలో తెలియాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు. మన చరిత్రను సరిగ్గా అర్థం చేసుకున్న వారు మాత్రమే దేశ భవిష్యత్తును అద్భుతంగా నిర్మించగలరని ఆమె అన్నారు.తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో కవిత పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రెండు ప్రపంచ యుద్ధాల్లో భారతీయ సైనికులను బలవంతంగా వాడుకుని వేలాదిమంది ప్రాణాలను బ్రిటీషర్లు బలితీసుకున్నారని మండిపడ్డారు. వారు తెచ్చిన విధానాల వల్లే దేశంలో కుల వ్యవస్థ మరింత తీవ్రతరమైందని, అడవుల్లో ప్రశాంతంగా జీవించే ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు.బ్రిటీష్ పాలకులు దేశం విడిచి వెళ్లినా, వారి ఆలోచనా వైఖరి మాత్రం ఇంకా ఇక్కడే ఉండిపోవడం విచారకరమని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇంగ్లీష్ మాట్లాడేవారే గొప్ప అన్నట్లుగా చూస్తూ, మాతృభాష అయిన తెలుగు మాట్లాడేవారిని తక్కువ చేసి చూడడం ఆనాటి గులాంగిరీకి నిదర్శనమన్నారు. చర్మం రంగును బట్టి మన మధ్య వైషమ్యాలు సృష్టించిన ఆనాటి మైండ్‌సెట్‌ను వీడి, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు.

## 22ఏ పేరుతో భారీ దోపిడీ జరుగుతోంది

మొదటి పేజీరువాయి

తెలంగాణలో నిషేధిత భూముల జాబితా (22ఏ) ముసుగులో భారీ దోపిడీ సాగుతోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనల మధ్య ఎలాంటి తేడా లేదని మండిపడ్డారు.రాష్ట్రంలో ఉన్న 2.77 కోట్ల ఎకరాల్లో ఏకంగా 95 లక్షల ఎకరాలను 22ఏ నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారని బండి సంజయ్ నిలదీశారు. ప్రజలు కష్టపడి కొనుక్కున్న స్థలాలు, పరిశ్రమలకు కేటాయించిన భూములు, ప్రభుత్వమే వేలం వేసిన భూములను కూడా ఈ జాబితాలో చేర్చి వేధిస్తున్నారని విమర్శించారు. విద్యాసంస్థల ఫీజు రీయింబర్స్ మెంట్ పాత బకాయిలను ఇంకా చెల్లించకుండా, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అడ్వాన్స్ ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. జెన్-జీ యువతకు స్థానం కల్పిస్తామనే కాంగ్రెస్ మాటలు నిజమైతే... వెంటనే యువకులకు మంత్రి పదవులు, ఎమ్మెల్సీ సీట్లు కేటాయించాలని సవాల్ విసిరారు.

## విధ్వంసం నుంచి వికాసం వైపు

మొదటి పేజీరువాయి

రంగాల అభివృద్ధికి గత ప్రభుత్వాలు కృషి చేశాయని అన్నారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను అందించడంతో పాటు విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. తెలంగాణ భవిష్యత్తుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 32 నెలలు పూర్తయ్యాయని సీఎం తెలిపారు. దెబ్బతిన్న వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెడుతున్నామని చెప్పారు. తమ సంక్షేమ పథకాలను కేవలం ఆర్థిక లెక్కలతో చూడటం లేదని స్పష్టం చేశారు. సంక్షేమంలో మానవీయత ఉందని, పేదల పట్ల బాధ్యత ఉందని అన్నారు. వారి జీవితాల్లో ఆనందం నింపాలన్న తపనతో కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఓట్ల కోసం లేదా మొక్కుబడిగా సంక్షేమాన్ని అమలు చేయడం లేదని స్పష్టం చేశారు.32 నెలల్లో ప్రభుత్వం చేసిన కృషి ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం పెరగడం దీనికి ఉదాహరణగా పేర్కొన్నారు. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం 91 శాతం అధికంగా ఉందని చెప్పారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నది తమ ప్రభుత్వ నమ్మకమని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకోవాలని, పరస్పర గౌరవం, దేశభక్తి విలువలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. అసమానతలు లేని, శాంతి, సౌభ్రాతృత్వాలతో కూడిన బలమైన ప్రజాస్వామిక భారతదేశాన్ని నిర్మించడమే సమరయోధులకు నిజమైన నివాళి అని అన్నారు. ప్రతి పౌరుడికి సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ అందేలా నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ కర్తవ్యనిష్ఠతో, అంకితభావంతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## వికాసం నుంచి వైభవం వైపు ఏపీ

మొదటి పేజీరువాయి

స్వర్ణాంధ్ర దిశగా నడిపిస్తున్నామని, 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనకు ఐదున్నర కోట్ల మంది ఆంధ్రులు సంకల్పం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు."భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. దశాబ్దాల పోరాటం, ఎందరో మహనీయుల త్యాగఫలమే మన స్వాతంత్ర్యం. 80 ఏళ్ల క్రితం మన పెద్దలు కన్న కలలను సాకారం చేసి, 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలబెడదాం. ఈ దేశానికి మనమేం ఇవ్వగలమని ఆలోచించడమే 'అనే నేను...' సంకల్పం. రాబోయే 20 ఏళ్లు దేశ భవిష్యత్తు కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ప్రధాని మోదీ ఇచ్చిన వికసిత్ భారత్, మనం నిర్దేశించుకున్న స్వర్ణాంధ్ర లక్ష్యాలు వేర్వేరు కావు. ఐక్యంగా ఈ లక్ష్యాలను సాధిద్దాం" అని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

## ఎర్రకోటపై తొలిసారి 'వందేమాతరం' ఆలాపన

మొదటి పేజీరువాయి

మధ్యలో జాతీయ జెండా, దానికి ఇరువైపులా హిందీలో 'వందేమాతరం' అని రాసిన అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశభక్తి ఉత్సాహం, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోటపై 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు నాయకత్వం వహించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అతిథులు, ప్రముఖులు హాజరైన సమయంలో ఆర్మీ బ్యాండ్ 'వందేమాతరం' బాణీని వాయించింది. ఆ తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. త్రివర్ణ పతాకానికి 'రాష్ట్రీయ సెల్యూట్' సమర్పించారు. జెండా ఆవిష్కరణ అనంతరం భారత వైమానిక దళానికి చెందిన రెండు వీఅ-17 హెలికాప్టర్లు ఎర్రకోట వేదికపై పూల వర్షం కురిపించాయి. వీటిలో ఒక హెలికాప్టర్ జాతీయ జెండాను ప్రదర్శించగా, మరో హెలికాప్టర్ 'వందేమాతరం' అని రాసి ఉన్న జెండాతో కనిపించింది. ఆ దృశ్యాలు వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చాయి.ఎర్రకోట నుంచి తొలిసారిగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో 'వందేమాతరం' వినిపించడంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. "ఈ రోజు ప్రతి హృదయం వందేమాతరం లయతో కొట్టుకుంటోంది. 'ఆజ్ ఘర్ త్రిరంగా హై, హర్ మన్ త్రిరంగా హై'. ఇది ఒక చారిత్రాత్మక రోజు. స్వాతంత్ర్యం తర్వాత ఎర్రకోట ప్రాంగణం నుంచి వందేమాతరం వినిపించడం ఇదే మొదటిసారి" అని అన్నారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు.150 ఏళ్ల చరిత్ర'వందేమాతరం'కు 150 ఏళ్ల చరిత్ర ఉంది. ప్రముఖ రచయిత "బంకిం చంద్ర ఛటర్జీ" 1875లో ఈ గీతాన్ని రచించారు. తొలుత దీనిని స్వతంత్ర గేయంగా రూపొందించారు. 1875 నవంబర్ 7న 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో 'వందేమాతరం' తొలిసారిగా ప్రచురితమైంది. ఆ తర్వాత 1882లో ప్రచురితమైన 'ఆనందమఠం' నవలలో దీనిని చేర్చారు.స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్రబ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన భారత స్వాతంత్ర్యోద్యమంలో 'వందేమాతరం' కీలక పాత్ర పోషించింది. ఇది ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిన శక్తివంతమైన నినాదంగా మారింది. 1905 ఆగస్టు 7న రాజకీయ నినాదంగా 'వందేమాతరం'ను మొదటిసారిగా ఉపయోగించినట్లు కేంద్ర ప్రభుత్వం గత నవంబర్‌లో విడుదల చేసిన '150 ఇయర్స్ ఆఫ్ వందేమాతరం: ఎ మెలోడీ దట్ బికేమ్ ఎ మూవ్‌మెంట్' ప్రకటనలో పేర్కొంది. 1896లో కలకత్తా(కోల్‌కతా)లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో రవీంద్రనాథ్ ఠాగూర్ తొలిసారిగా 'వందేమాతరం'ను ఆలపించారు. అప్పటి నుంచి ఈ గేయం జాతీయోద్యమంలో మరింత ప్రాచుర్యం పొందింది. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజల్లో ఇది దేశభక్తి స్ఫూర్తిని నింపింది.

**జాతీయ గేయంగా గుర్తింపు**

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా 'వందేమాతరం'కు ప్రత్యేక గౌరవం కొనసాగింది. 1950లో రాజ్యాంగ సభ దీనిని భారతదేశ జాతీయ గేయంగా స్వీకరించింది. కాగా 'జనగణమన'ను జాతీయ గీతంగా గుర్తించారు. దేశ ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన 'వందేమాతరం'కు అప్పటి నుంచి ప్రత్యేక స్థానం లభించింది. దాంతో 'వందేమాతరం' 150 ఏళ్ల వేడుకలను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ఏడాది పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తో

## అర్హులందరికీ రేషన్ కార్డులు..

మొదటి పేజీరువాయి

రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసిందని, ఇది ఒక చారిత్రక ఘట్టమని అభివర్ణించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గతంలో ప్రజలకు నాణ్యత లేని దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసేవారని, అయితే తమ ప్రభుత్వం రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించి సన్న బియ్యాన్ని సేకరిస్తోందని తెలిపారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఆహార భద్రతకే కాకుండా, అది ఒక కుటుంబానికి ప్రభుత్వం కల్పించే గౌరవం, గుర్తింపు అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో లేని ఎన్నో సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందని, అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి 3,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను పరిశీలించి, త్వరలోనే వారికి కూడా కార్డులు జారీ చేస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



## ఫామ్‌హౌస్‌లో కాదు.. అసెంబ్లీలోకి రా...

మొదటి పేజీరువాయి

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మేలు, బీఆర్ఎస్ హయాంలో జరిగిన అన్యాయాలపై చర్చించేందుకు అసెంబ్లీకి రావాలని అన్నారు. ఫామ్‌హౌస్‌లో ఉండి విమర్శలు చేయడం కాదని, ప్రజల ముందుకు వచ్చి మాట్లాడాలని అన్నారు. సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు.గతంలో వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌లో మాత్రం వరి పండించారని రేవంత్ విమర్శించారు. ఇప్పుడు రైతులకు మేలు చేసే కార్యక్రమాలు చేపడుతుంటే బీఆర్ఎస్ విమర్శలు చేస్తోందన్నారు. రైతుల సంక్షేమంపై నిజమైన చర్చకు సిద్ధమైతే అసెంబ్లీ వేదికగా మాట్లాడుకుందామని సవాల్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్, బీజేపీ ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని రేవంత్ అన్నారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి బొమ్మా బొరుసులాంటివని వ్యాఖ్యానించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు.కాంగ్రెస్ వస్తే కరెంట్ కోతలు వస్తాయని గతంలో బీఆర్ఎస్ ప్రచారం చేసిందని, కానీ ఇప్పుడు రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేవని రేవంత్ చెప్పారు. రైతు భరోసా పథకం కింద 32 నెలల్లో రూ.36 వేల కోట్లు 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నివేదికల ప్రకారం దేశంలో తక్కువ అప్పులు ఉన్న రైతులు తెలంగాణలోనే ఉన్నారని అన్నారు. బీజేపీ నేతలు ఆ నివేదికలు చదివితే నిజాలు తెలుస్తాయని వ్యాఖ్యానించారు.స్మార్ట్ రేషన్ కార్డులు కేవలం ప్లాస్టిక్ కార్డులు కావని, పేదల ఆత్మగౌరవానికి గుర్తని రేవంత్ చెప్పారు. ఆకలి తీర్చే భరోసానే ఈ కార్డుల ఉద్దేశమని అన్నారు. పేదలకు ఆహార భద్రత కల్పించేందుకు రేషన్ వ్యవస్థను తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు

## జిల్లాలో సోమవారం నుంచి ప్రతిష్టాత్మకంగా "మండల ప్రజావాణి" ప్రారంభం



**ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, జనం పవర్ జర్నలిస్ట్:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మండల ప్రజావాణి" కార్యక్రమాన్ని ఈ నెల 17వ తేదీ (సోమవారం) నుంచి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పకడ్బందీగా నిర్వహించనున్నట్లు జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సమస్యలను మండల స్థాయిలోనే స్వీకరించి, సత్వర పరిష్కారం అందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. మండల ప్రజావాణి నిర్వహణకు సంబంధించి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు(ఎంపీడీవోలు) నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. ఇప్పటికే ఎంపీడీవోలు, కలెక్టరేట్‌కు చెందిన సంబంధిత సెక్షన్ సూపరింటెండెంట్లకు ప్రత్యేక ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి, కార్యక్రమ నిర్వహణ విధానంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అర్హుడికి ఈ కార్యక్రమం గురించి సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, అధికారులు సమన్వయంతో పనిచేసి మండల ప్రజావాణిని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

## నార్నూర్ ఎస్ఐకి ప్రతిష్టాత్మక అవార్డు



**ప్రభుత్వ సలహాదారు సబ్బీర్ అలీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎస్ఐ శ్రీసాయి**

**లినార్నూర్, జనం పవర్ జర్నలిస్ట్:**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా నార్నూర్ మండల ఎస్ఐ శ్రీసాయి ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. శనివారం ఆదిలాబాద్‌లో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ సలహాదారు సబ్బీర్ అలీ చేతుల మీదుగా ఎస్ఐ శ్రీసాయి ఈ అవార్డును స్వీకరించారు. నార్నూర్ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, విధి నిర్వహణలో అంకితభావంతో సేవలందించడం వంటి అంశాలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. పోలీస్ శాఖలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సేవలందిస్తున్నందుకు ఆయనకు ఈ గౌరవం దక్కింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేదికగా జిల్లాస్థాయిలో ఉత్తమ సేవలకు అవార్డు అందుకోవడం పట్ల నార్నూర్ మండల ప్రజలు, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్ఐ శ్రీసాయికి పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన ఉన్నతాధికారులకు ఎస్ఐ శ్రీసాయి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## భూక్య తిరుపతినాయక్ పరామర్శించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్




**జనం పవర్ జర్నలిస్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**
భూక్యా తిరుపతి నాయక్ ఎడమ కాలుకుశస్త్రచికిత్స అనంతరం కరీంనగర్ చింతకుంటలోని శాంతినగర్ లో విశ్రాంతి తీసుకుంటున్న కొత్తపెల్లి మాజీ వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్ ను శనివారం రోజు తన స్వగృహంలో మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్ పరామర్శించారు. వారితోపాటు నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్ మైపాల్ మాజీ గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి పొన్నం అనిల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణీ మధు నాయకులు, ప్రముఖులు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మాజీ మంత్రి కమలాకర్ మాట్లాడుతూ... భూక్య తిరుపతి నాయక్ త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వైద్యుల సూచనల మేరకు తీసుకోవాలి అని సూచించారు. తిరుపతి నాయక్ ఆరోగ్య పరిస్థితిపై రంగుల కమలాకర్ ఆప్యాయంగా పరామర్శించడం పట్ల కుటుంబ సభ్యులు అనుచరులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కుల మత సామరస్యమే అంతిమ ధ్యేయం**
**సర్పంచ్ బానోత్ కావేరి**

**నార్నూర్, జనం పవర్ జర్నలిస్ట్:**
కుల మత సామరస్యమే తామందరి అంతిమ ధ్యేయంగా ముందుకు సాగుదామని సర్పంచి బానోత్ కావేరి పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నార్నూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం, గాంధీ చౌక్ వద్ద జాతీయ పతాకావిష్కరణ చేపట్టిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో హిందూ, ముస్లిం, సిక్, ఈసాయి ప్రతి ఒక్కరి పాత్ర ఉందని అన్నారు. ఇది ప్రపంచంలోనే గొప్ప ప్రజ్యస్వామ్య దేశంగా వర్ధిల్లుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి గజానంద్ నాయక్, పీఏసీస్ చైర్మన్ సురేష్ ఆడే, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోయం మారుతీ, ఉప సర్పంచ్ మహమ్మద్ ఖురేసి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్



దాదే అలీ, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు బ్రీజులాల్, మండల అధ్యక్షుడు గోవింద్ చౌహన్, బీజేపీ మండల అధ్యక్షుడు భిక్షపతి, ఎంఐఎం మండలం అధ్యక్షుడు షకీబ్ ఖాన్, జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తం, దళిత రత్న నర్సింగ్ మోరే, డీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రణీత, డైరెక్టర్ కాంతారావు, పేసా ఉపాధ్యక్షులు సికిందర్ రాథోడ్, దిగంబర్ ఆడే, వార్డ్ మెంబర్లు సుధీర్, అఖిలేష్, సుందర బాయి, రాథోడ్ మాయ, కొర్రల మహేందర్, సేవంత బాయి, ఆనంద్ రావ్, రెహానా బేగం, బర్కుంబే సావన్, జాదవ్ సురేఖ, రాథోడ్ మమత, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు దేవ్ రావ్, మాజీ



ఉపసర్పంచ్ చౌహాన్ మహేందర్, చౌహాన్ యశ్వంత్ రావ్, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత్ ఆడే, సయ్యద్ ఖాసీం రాథోడ్ దిలీప్, హనుమంతరావు, లోకండే కేశవరావు, దుర్గే కేశవ్, గుంజే చిన్నయ్య, బి.రాజు, శివాజీ పటేల్, దస్తగిరి, జాకీరుల్లా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# గీత కార్మికుల హామీలు అమలు చేయాలి

**జన్నారం జనం పవర్ జర్నలిస్ట్ :**
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ డిమాండ్ చేశారు. శనివారం జన్నారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద 'గీతన్నల చైతన్య యాత్ర'లో భాగంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.50 ఏళ్లు పైబడిన గీత కార్మికులందరికీ నెలకు రూ.4 వేల పెన్షన్ ఇవ్వాలని, ప్రమాదాల్లో మృతిచెందిన లేదా గాయపడిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచాలని కోరారు. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న రూ.20 కోట్ల ఎక్స్‌గ్రేషియా నిధులను వెంటనే విడుదల చేయాలని, నీరా ప్రాజెక్టుకు కేటాయించిన రూ.25 కోట్లు, గీత కార్మికుల సంక్షేమానికి కేటాయించిన రూ.67 కోట్లను విడుదల



చేయాలని డిమాండ్ చేశారు.ఈ నెల 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని, సర్వాయిపేట, తాటికొండ, ఖిలాషాపురం కోటలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. అంతకుముందు కవ్వాల గ్రామంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి నివాళులర్పించి, అనంతరం జన్నారంలో భారీ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో



సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు జయరాములు, జిల్లా అధ్యక్షులు కాసారపు లచ్చా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మచ్కల్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్**

**జనం పవర్ జర్నలిస్టు వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్టు 15**
నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని మచ్కల్ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలతో పాటు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మహిళా సమైక్య సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు ప్రత్యేక భవనం అందుబాటులోకి రావడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలోని పాఠశాలలో రూ.9 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడకు భూమిపూజ నిర్వహించారు. పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయితే విద్యార్థుల భద్రతతో పాటు పాఠశాల పరిసరాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.అలాగే పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కళావేదికను ప్రారంభించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సాంస్కృతిక, కళా ప్రతిభను వెలికితీసేందుకు కళావేదిక ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం అందించడం అవసరమని కార్యక్రమంలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒకేరోజు గ్రామంలో జయంతి వేడుకలతో పాటు మహిళా సమైక్య సంఘ భవనం, పాఠశాల ప్రహరీ



గోడకు భూమిపూజ, కళావేదిక ప్రారంభోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేసి మౌలిక వసతులను మెరుగుపరచాలని వారు కోరారు.కార్యక్రమంలో సర్పంచులు, ప్రజా ప్రతినిధులు , మండల సీనియర్ నాయకులు , గ్రామ ప్రజలు, మహిళా సంఘాల ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా ఆటో కార్మికుల ఐకాస ఆధ్వర్యంలో

# కరపత్రాలు,పోస్టర్లు విడుదల

**మంచిర్యాల,జనం పవర్ జర్నలిస్టు :( స్టాఫ్ రిపోర్టర్ గుడి కందుల రాంబాబు):- ఆగస్టు 15**
తెలంగాణ రాష్ట్ర ఆటో మరియు యాప్ ఆధారిత జేఏసీ ఆదేశాల మేరకు, మంచిర్యాల జిల్లా ఐకాస ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సమస్యలు, డిమాండ్లపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కరపత్రాలు, పోస్టర్లు విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లాలోని 18 మండలాల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, అన్ని ఆటో అడ్డాల అధ్యక్షులు మరియు అన్ని యూనియన్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఆటో మరియు యాప్ ఆధారిత కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉద్యమానికి సంబంధించిన అన్ని న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసి, ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.ఈ నెల 17వ తేదీన మంచిర్యాల జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాలు, టౌన్లు, ఆటో అడ్డాల నుంచి అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు జిల్లా కేంద్రానికి తరలివచ్చి పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ఈ నెల 23వ తేదీ అర్ధరాత్రి నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని జిల్లాలోని ప్రతి ఆటో



డ్రైవర్‌కు పిలుపునిచ్చారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మేయర్ దర్శి మధుకర్

**జనం పవర్ జర్నలిస్ట్ వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి ఆగస్టు 15,**

మంచిర్యాల జిల్లా లోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్శి మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్, మున్సిపల్ కమిషనర్ జి అన్వేష్ కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన తాగునీరు, మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో మంచిర్యాల నియోజకవర్గాన్ని



అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌ను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు సమష్టిగా కృషి చేస్తున్నామని మేయర్ దర్శి మధుకర్ తెలిపారు.అనంతరం గాంధీ పార్కు వద్ద మరియు ముకరం చౌరస్తాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.ప్రజల సహకారంతో మంచిర్యాల నగరాన్ని మరింత అభివృద్ధి చెందిన, పరిశుభ్రమైన, సుందరమైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు



సాగుతున్నామని పేర్కొన్నారు.అనంతరం మేయర్ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది మరియు మంచిర్యాల నగర ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ రాజ్ కుమార్ స్థానిక కార్పొరేటర్లు,స్థానిక కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## పెద్దపెల్లి ఎంపీ గడ్డం కృష్ణవంశీ



**మంచిర్యాల జనం పవర్ జర్నలిస్టు :( స్టాఫ్ రిపోర్టర్ గుడికందుల రాంబాబు ):- ఆగస్టు 15**

మంచిర్యాల జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పెద్దపెల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం కృష్ణవంశీ పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీ గడ్డం కృష్ణవంశీ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రజా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయవలసిన అవసరం ఉందని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చూడడమే మా ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ గడ్డం కృష్ణవంశీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హర్యార వేణుగోపాలరావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోదు, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, జనక్ ప్రసాద్, డిసిపి,జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ టి బి లో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జనం పవర్ జర్నలిస్ట్, జైపూర్, ఆగస్టు 15**

జైపూర్ మండల కేంద్రంలోని ఎస్టిపిపిలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఈడి ఎస్టిపిపి సిహెచ్ చిరంజీవి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. అనంతరం ఈడి ఎస్టిపిపి శ్రీ సిహెచ్ చిరంజీవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్బంగా ఈడి చిరంజీవి మాట్లాడుతూ తమ ప్రాణాలను ఫణంగా పెట్టి మన దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన స్వాతంత్ర సమరయోధులకు మరియు దేశ రక్షణ కోసం తమ ప్రాణ త్యాగాలు చేసిన వారికీ నివాళులర్పించారు. 79 సంవత్సరాల ప్రగతి ప్రస్థానం పూర్తి చేసుకుని, 80 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకున్నారు. మన స్వతంత్ర భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రగతి పదంలో ముందుకు పోవడం మనందరం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ దేశాభివృద్ధిలో మన సింగరేణి సంస్థ అలాగే మన సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కూడా పాలుపంచుకోవడం మనకు గర్వ కారణమని తెలియజేశారు. సింగరేణి సంస్థ సి & ఎండి డా,, బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ ఆధ్వర్యంలో సింగరేణి ప్రగతి పథంలో ముందుకెళ్తుందని అన్నారు. సి & ఎండి గారి కృషి, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల చొరవతో సింగరేణి కి తాడిచర్ల ఓసి -2 బొగ్గు గని, మణుగూరు డీప్ సైడ్ బ్లాక్ దక్కడం మన సంస్థ మనుగడకు చాలా మేలు చేస్తుందన్నారు. అలాగే మన నైని బొగ్గు గని



నుండి తెలంగాణ రాష్ట్రానికి తొలిసారిగా మన తెలంగాణకు అందులో మన ఎస్టిపిపి కి బొగ్గు రైల్వే రేకు రావడం జరిగింది. 30 సంవత్సరాల గని జీవితం కలిగిన ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి. ఇలా సింగరేణి దిన దిన అభివృద్ధి చెందుతూ, తద్వారా రాష్ట్ర, దేశ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ, కార్మిక శ్రేయస్సు, వారి ఆరోగ్యం మరియు వారి కుటుంబాల విద్య అవసరాలు తీరుస్తూ గత 130 సంవత్సరాలుగా మన సంస్థ అందరి సహకారంతో ముందుకు పోతున్నదన్నారు. అలాగే కంపెనీ సి ఎస్ ఆర్ నిధులతో పలు గ్రామాలలో అభివృద్ధి పనులు నిర్వహించడం జరిగింది. ఇది నిరంతరం కొనసాగుతుందని అన్నారు. సింగరేణి ఉద్యోగులుగా మనందరం కంపెనీ ప్రగతికి పాటుపడుతూ తద్వారా రాష్ట్ర అభివృద్ధికి మరో దేశ ప్రగతికి తమ వంతు కృషి చేయాలని కోరుతూ మరొకసారి ఉద్యోగులందరికీ



స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోనే ఉత్తమ ఉద్యోగులుగా లక్కోజు బాలసుబ్రహ్మణ్యం సీనియర్ అసిస్టెంట్ మరియు అద్దూరి కిరణ్ కుమార్, వార్డ్ అసిస్టెంట్ లను పూలమొక్క, శాలువాతో సత్కరించడం ప్రశంసా పత్రం, మేమెంటో అందజేయడం జరిగింది. అట్లే ఉత్తమ సింగరేణియన్గా మెరుగు రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ని కోత్తగుడెంలోని ప్రకాశం స్టేడియం లో జరిగిన సెంట్రల్ ఫంక్షన్ లో సి & ఎండి మరియు డైరెక్టర్ ల చేత సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం (పిసిఎస్ ) కే సూర్య నారాయణ రాజు, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ చంచల్ సర్కార్ , ఏఐటియుసి పిట్ సెక్రెటరీ సిహెచ్ సత్యనారాయణ , సిఎంఓఏఐ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ పి. అప్పారావు , ఏజిఎం (ఫైనాన్స్) బి. శ్రీధర్ , పర్సనల్ విభాగాధిపతి ఎస్వి రాజేశ్వర్ రావు ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## ఆకట్టుకున్న విద్యార్థినీ విద్యార్థుల

## భరతమాత వేషధారణ, మువ్వన్నెల వస్త్ర ధారణ







**కరీంనగర్, జనం పవర్ జర్నలిస్ట్**

కరీంనగర్ జిల్లా చింతకుంటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి మహనీయులకు పూలమాలలు వేసి జాతీయ పతాకా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితమే మన స్వాతంత్ర్య దినోత్సవం అని అన్నారు. విద్యార్థులు అందరూ క్రమశిక్షణ తో,పట్టుదలతో,కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 15వ డివిజన్ కార్పొరేటర్ పిట్టల జ్యోతి, ఏఏ పీ చైర్మన్ మమత,కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, యువత గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# వరకట్న వేధింపుల కేసులో మహిళ ఆత్మహత్య భర్త అరెస్ట్

**జనం పవర్ జర్నలిస్ట్, జైపూర్, ఆగస్టు 15**

జైపూర్ మండల కేంద్రంలో వరకట్న వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్య చేసుకున్న కేసులో ఆమె భర్తను పోలీసులు అరెస్ట్ చేశారు. జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన గుర్ర లక్ష్మి (28) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటనపై మృతురాలి తల్లి కుందే కమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం.. లక్ష్మి భర్త సురేష్ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడి, ఎలాంటి పని చేయకుండా తిరుగుతూ అదనపు కట్నం కోసం భార్యను మానసికంగా, శారీరకంగా వేధించేవాడని తెలిపారు. వివాహ సమయంలో రూ.3 లక్షల కట్నం ఇచ్చినప్పటికీ మరింత డబ్బు తీసుకురావాలని వేధించడంతో మనస్తాపానికి గురైన లక్ష్మి ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో నిందితుడైన సురేష్‌ను శనివారం సాయంత్రం ఇందారం స్టేజ్ వద్ద అరెస్ట్ చేసి, అనంతరం న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు పోలీసులు



తెలిపారు.

# రామగుండం కమిషనరేట్ ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీపీ

**జనం పవర్ జర్నలిస్ట్ వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్టు 15,**

రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐపీఎస్., మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన గౌరవ వందనాన్ని స్వీకరిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ రామగుండం కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు, చేసిన ప్రాణబలిదానాలు చిరస్మరణీయమని అన్నారు.వారి త్యాగాల ఫలితంగానే మనం స్వేచ్ఛాయుతమైన, ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి భారతీయుడికి ఎంతో ముఖ్యమైన రోజని, బ్రిటిష్ పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం లభించిన ఈ రోజు భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసిన చారిత్రక ఘట్టమని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఆధ్వర్యంలో దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రం కూడా అనేక రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధించిందన్నారు.అభివృద్ధితో పాటు సమాజంలో సామరస్యం,ప్రజల మధ్య ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.



అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.ఈ అభివృద్ధి ప్రయాణంలో పోలీసు శాఖ కూడా ప్రజలతో కలిసి పనిచేస్తోందన్నారు.శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ,ట్రాఫిక్ నిర్వహణతో పాటు విపత్తులు,అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవడం పోలీసుల ప్రధాన బాధ్యతలని తెలిపారు.విధుల స్వరూపం, పరిస్థితులు మారుతున్నప్పటికీ పోలీసుల లక్ష్యం ఒక్కటేనని,ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే పోలీసు శాఖలో చేరామని పేర్కొన్నారు.అదే సేవాభావం, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు,రాష్ట్ర అభివృద్ధికి పోలీసు అధికారులు,సిబ్బంది తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సీపీ విజ్ఞప్తి చేశారు.పోలీసులతో సమన్వయంతో పనిచేస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు,సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజలు-పోలీసులు సమన్వయంతో ముందుకు సాగితే మరింత సురక్షితమైన, ప్రశాంతమైన, అభివృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు.ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,వారు ప్రశాంతమైన వాతావరణంలో జీవించేలా అన్ని విధాలా కృషి చేస్తామని సీపీ తెలిపారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి సీపీ ప్రశంసాపత్రాలను అందజేశారు.